
# ఆదిలాబాద్ వార్త

మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

మంగళవారం, 2 సెప్టెంబర్ 2025

## నిర్ణీత సమయంలో నిమజ్జనం పూర్తి చేయాలి

★ ఎక్కువ సేపు కాలయాపన చేస్తే కేసులు తప్పవు

★ మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్



బెల్లంపల్లి, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త

బెల్లంపల్లి పట్టణంలో ఈనెల 5వ తేదీన గణేష్ మంటపాల నిర్వాహకులు రాత్రి 10 గంటల్లోగా గణేష్ నిమజ్జనం చేయాలని మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్ గణేష్ మంటపాల నిర్వాహకులకు సూసించారు. సోమవారం బెల్లంపల్లి పట్టణంలోని పోచమ్మ చెరువు వద్ద చేపట్టనున్న గణేష్ నిమజ్జన ఏర్పాట్లను మంచిర్యాల డీసీపీ ఎగ్గడి. భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, బెల్లంపల్లి ఏసీపీ ఏ. రవికుమార్, బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడారు. నిమజ్జనోత్సవంలో మంటపాల నిర్వాహకులు కాలయాపన చేస్తూ ఇష్టం వచ్చిన సమయాల్లో నిమజ్జనం చేస్తే వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవడమే గాకుండా వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. భారీకేడ్లు, విద్యుత్ దీపాలు ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని,గజ ఈతగాళ్ళను చెరువు వద్ద అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్, తహసీల్దార్ ఎల్. కృష్ణ, రూరల్ ఇన్స్పెక్టర్ హానూక్, ఎస్సైలు రామకృష్ణ, చిలుముల కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




### భద్రతా విభాగంలో..

## ప్రథమ బహుమతి సాధించిన కాసిపేట 2 ఇంక్లైన్

✻ ఘనంగా 55 వ వార్షిక భద్రతా పక్షోత్సవాలు ✻ సమిష్టి కృషితోనే ఈ గుర్తింపు

✻ ప్రమాద రహిత గనిగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యం ✻ కార్మికుల స్వీయ రక్షణకు సంస్థ కట్టుబడి ఉంది

✻ రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధించాలి

✻ కాసిపేట టూ ఇంక్లైన్ గని మేనేజర్ లక్ష్మీనారాయణ

మందమర్రి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త

సింగరేణి సంస్థ నిర్వహించిన 55వ వార్షిక భద్రత పక్షోత్సవాల్లో భాగంగా ఆదివారం రోజు రామకృష్ణాపూర్ పట్టణం క్యాతనపల్లిలోని ఎంఎన్ఆర్ గార్డెన్స్‌లో సింగరేణి 55వ ఆన్యువల్ సేఫ్టీ ఫోర్టు నైట్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా సేఫ్టీ విభాగంలో కాసిపేట 2 ఇంక్లైన్ గని మొదటి బహుమతి సాధించింది. ఇందులో భాగంగా సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం నాయక్, డీజీఎంఎస్ ( సేఫ్టీ ) ఉజ్వల్ ధా చేతుల మీదుగా బహుమతిని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సి అండ్ ఎండి బలరాం నాయక్ మాట్లాడుతూ సింగరేణి సంస్థలో సింగరేణి ఉత్పత్తితో పాటు రక్షణలో సైతం ఆదర్శప్రాయంగా ఉందని ప్రశంసించారు. ప్రతి కార్మికుడి ప్రాణాలు ఎంతో విలువైనవని, వాటిని కాపాడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. చాలా ప్రమాదాల్లో నిరక్ష్యం, నిర్లిప్తతతో ప్రాణనష్టం జరుగుతోందని, రక్షణ లేని ప్రదేశాల్లో పనిచేయాలని యాజమాన్యం ఎప్పుడూ ఒత్తిడి చేయబోదని తెలిపారు.ప్రతిఒక్కరూ మిగతా

## వీధి కుక్కల స్వైర విహారం..



● పట్టించుకోని పంచాయతీ అధికారులు

● భయాందోళనలో స్థానికులు

● పట్టించుకోని అధికారులు, పాలకులు

ఇచ్చోడ, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త

ఇచ్చోడ మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో వీధి కుక్కలు విపరీతంగా పెరిగిపోతుండడంతో ప్రజలు బయటకు వెళ్లాలంటే భయాందోళన చెందుతున్నారు. అదమరిచి వాహనాలపై వెళ్లే వారిని కుక్కలు వెంబడిస్తున్నాయని మండల ప్రజలు అందోళన వ్యక్తం చేస్తున్నారు. కుక్కలు కరవడం వలన రేబీస్ వ్యాధి సోకుతుందని ప్రజలు భయాందోళన చెందుతున్నారు.

2లో..

### ప్రజావాణి దరఖాస్తులను

## త్వరితగతిన పరిష్కరించాలి

✻ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

నస్పూర్, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావులతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల పట్టణంలోని 5వ వార్డు సాయికుంట కాలనీవాసులు తమ కాలనీలో కోతుల బెడద అధికంగా ఉందని, పరిష్కరించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.



నస్పూర్ మండలం తీగల్పహాడ్ గ్రామానికి చెందిన మంద రాయమల్లు, మంద శ్రీనివాస్‌లు తాము నివసిస్తున్న ఇంటికి సంబంధించి అసెస్మెంట్ రికార్డులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. భీమారం మండలం అంకుసాపూర్ గ్రామానికి చెందిన కామెర లక్ష్మి తాను గతంలో సదరం సర్టిఫికెట్ కొరకు దరఖాస్తు చేసుకోగా 50 శాతంతో ధ్రువపత్రం మంజూరు చేసినందున దివ్యాంగ పింఛన్ రాలేదని, పింఛన్ రిజెక్ట్ అయిన వివరాలను తొలగించి భర్త మరణించినందున తనకు వితంతు పింఛన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి మండలం అంకుశం గ్రామానికి చెందిన పిట్టల సునంద తాను వ్యవసాయ కూలీగా పనిచేసుకుంటూ జీవిస్తున్నానని, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు జాబితాలో తన పేరు ఉందని, కానీ తాను ఏ విధమైన లబ్ధి పొందలేదని, తనకు ఇందిరమ్మ మిగతా 2లో..

## వీధి కుక్కల స్వైర విహారం

(మొదటిపేజీ తరువాయి)

వీధి కుక్కలు రోడ్లపై, కాలనీల్లో స్వైర విహారం చేస్తున్నాయి. ఎక్కడ చూసిన గుంపులుగా తిరుగుతున్నాయి. నడుచుకుంటూ వెళ్తున్న వారిపై విరుచుకుపడుతున్నాయి. ఇలా రోజుకో గ్రామంలో కుక్క కాటుతో బాధితులు ఇబ్బందులు పడుతున్నారు. మరోపక్క రోడ్డుపై వాహనాలకు అడ్డం రావడం కారణంగా అనేక ప్రమాదాలు జరిగి మనుషుల కాళ్లు, చేతులు విరిగి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు నెలకొన్నాయి. స్థానిక గ్రామ పంచాయతీ, అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో విద్యుత్ పోయిన సమయంలో భయంతో రోడ్లపై నడిచేందుకు ప్రజలు భయభ్రాంతులకు గురౌతున్నారు. కనీసం అధికారులు స్పందించి వీధి కుక్కల బారి నుండి రక్షి ంచాలని స్థానికులు కోరుతున్నారు. ఇంత జరుగుతున్నా గ్రామ పంచాయతీ, వెటర్నరీ అధికారులు, ప్రజాప్రతినిధులు మాత్రం చర్యలు తీసుకోకపోవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పలు ప్రాంతాల్లో సంచరిస్తున్న కుక్కలను ఎప్పటికప్పుడు గ్రామ పంచాయతీ, వెటర్నిటి విభాగం సిబ్బంది పట్టుకుని వీధి కుక్కల బెడద నుండి కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

(మొదటిపేజీ తరువాయి)

ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణం గ్రౌండ్ బస్తీకి చెందిన కుక్కల అనసూయ తాను తన తల్లితో కలిసి ఉంటున్నానని, ప్రభుత్వ పథకాలలో కంప్యూటర్, కుట్టు మిషన్ ఇతర రంగాలలో శిక్షణ పొందానని, తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి మండలం శ్రీపతి నగర్ కు చెందిన సముద్రాల సుజాత దివ్యాంగురాలిని అయిన తనకు దివ్యాంగ పింఛన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. దళిత సంఘాల ప్రతినిధులు బొజ్జ శరత్, నక్క శ్రీనివాస్, తీగల శ్రీనివాస్ లు జిల్లాలో దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టి, ఆత్మ గౌరవాన్ని కాపాడడం కొరకు ఎస్.సి., ఎస్.టి. మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అధిక ధరలకు ఎరువులు అమ్మితే చర్యలు తప్పవు

**- మండల వ్యవసాయధికారి జి. రామకృష్ణ**

కాగజ్‌నగర్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త



పిఓఎస్ మిషన్ ద్వారా ఎరువుల పంపిణీని పరిశీలిస్తున్న ఎఒ

కాగజ్‌నగర్ మండలంలోని పలు మండలాలలో ఎరువుల దుకాణాలు, గోడౌన్లను మండల వ్యవసాయాధికారి జి. రామకృష్ణ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఎరువులు అధిక ధరలకు అమ్మితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. స్టాక్ వివరాలను ఎప్పటికప్పుడు రైతులకు కనిపించే విధంగా స్టాక్‌బోర్డుపై రాసి పెట్టాలని సూచించారు. పిఓఎస్ మిషన్ ద్వారానే ఎరువుల పంపిణీ చేయాలని అన్నారు. తనిఖీలో భాగంగా రైతులకు నానో యూరియాపై అవగాహన కల్పించి కలిగే ప్రయోజనాలను వివరించారు. నానో యూరియాపై దృష్టి సారించాలని కోరారు. డీలర్లు ఎవరైనా అధిక ధరలకు ఎరువులు అమ్మితే లేదా నాసి రకం పురుగు మందులు అమ్మితే వ్యవసాయ శాఖ వారికి ఫిర్యాదు చేయాలని అన్నారు. సొసైటీలకు కొన్ని రోజుల్లో ఎరువులను రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుని ప్రతీ రైతుకు ఎరువులు అందేలా కృషిచేస్తామని తెలిపారు.

## సీపీ ఎస్ విధానాన్ని రద్దు చేయాలి

**నల్ల బ్యాడ్జీలతో మున్సిపల్ సిబ్బంది నిరసన**

బెల్లంపల్లి, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త

ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పరుస్తున్న సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం రోజున బెల్లంపల్లి పట్టణంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట సిబ్బంది భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ మేనేజర్ ఎండీ మజార్ మాట్లాడారు. కొత్త పెన్షన్ విధానంతో ఉద్యోగులకు తీరని నష్టం ఏర్పడుతుందని, ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# భద్రతా విభాగంలో ప్రథమ బహుమతి సాధించిన కాసిపేట 2 ఇంక్లైన్

(మొదటిపేజీ తరువాయి)

స్వీయరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. రక్షణకు అవసరమైన వసతులను సంస్థ సమకూరుస్తుందని వివరించారు.




### కాసిపేట టూ ఇంక్లైన్ మేనేజర్ సేవలు అభినందనీయం..

మేనేజర్ లక్ష్మీ ్మనారాయణ కాసిపేట 2 గనికి మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించడంలో ప్రత్యేక శ్రద్ధ వహించారు. నిత్యం కార్మికులు, అధికారులు, యూనియన్ నాయకులతో గనికి సంబంధించిన అన్ని విషయాలపై కులంకషంగా చర్చించడమే కాకుండా క్షేత్రస్థాయిలో వాటిని అధికారులు, సూపర్వైజర్లు అమలు చేస్తున్నారా లేదా అని నిరంతరం పర్యవేక్షి ంచారు. దాని ఫలితమే ఈరోజు గనికి సేఫ్టీ కమిటీ విభాగంలో మొదటి బహుమతి లభించడం. ఈ విజయంలో భాగమైన వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, సేఫ్టీ కమిటీ సభ్యులకు కార్మికులందరికీ ఏఐటీయూసీ గని ఫిట్ సెక్రటరీ గొల్ల శ్రీనివాస్ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం విజయప్రసాద్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ భూ శంకరయ్య, ఏజెంట్ రాంబాబు, గని మేనేజర్ లక్ష్మీ ్మనారాయణ, గని సేఫ్టీ ఆఫీసర్ రవిశంకర్, ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగ మల్లేష్, పిట్ సెక్రెటరీ గొల్ల శ్రీనివాస్, వర్క్‌మెన్ ఇన్స్‌పెక్టర్లు రాజ్‌కుమార్, ప్రదీప్ కుమార్, సేఫ్టీ కమిటీ

# నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధిస్తాం

**రక్షణతో కూడిన ఉత్పత్తికి కృషి చేయాలి - శ్రీరాంపూర్ జీఎం ఎం. శ్రీనివాస్**




సమావేశంలో మాట్లాడుతున్న శ్రీరాంపూర్ జీఎం ఎం. శ్రీనివాస్

నస్పూర్, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త

2025ఖు-26 ఆర్థిక సంవత్సరానికి శ్రీరాంపూర్ ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధిస్తామని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్ తెలిపారు. సోమవారం జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో విలేకరులతో మాట్లాడుతూ, ఆగస్టు నెలలో ఆర్.కె 5 గని 96 శాతం, ఆర్.కె 7 గని 104 శాతం, ఆర్.కె న్యూటెక్ గని 114 శాతం, ఎస్సార్పీ 1 గని 100 శాతం, ఎస్సార్పీ 3,3ఏ గని 68 శాతం, ఐకే1ఏ గని 80 శాతం ఉత్పత్తితో భూగర్భ గనులు 88 శాతం ఉత్పత్తి సాధించాయని, ఎస్సార్పీ ఓసిపి 65 శాతం, ఐకె ఓసీపీ 127 శాతం ఉత్పత్తితో శ్రీరాంపూర్ ఏరియాలో 84 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించామని తెలిపారు. ఆగస్టు నెలలో ఏరియాలోని ఆర్.కె 7, ఆర్.కె న్యూటెక్, ఎస్సార్పీ 1 గనులు నూరు శాతానికి పైగా ఉత్పత్తి సాధించడం హర్షణీయమని, గత నెలలో వర్షాల కారణంగా ఉపరితల గనుల్లో బొగ్గు ఉత్పత్తి ఆటంకం కలిగిందని, ఉద్యోగులు రక్షణతో కూడిన ఉత్పత్తికి కృషి చేయాలని పేర్కొన్నారు. గత నెల 31 శ్రీరాంపూర్ ఏరియాలో నిర్వహించిన 49వ కంపెనీ స్థాయి రక్షణ త్రైపాక్షి క సమావేశం, 55వ వార్షిక రక్షణ పక్షోత్సవాల బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. కాంట్రాక్టు ఉద్యోగులు ఇన్సూరెన్స్ ప్రయోజనం పొందడానికి హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌లో గానీ, పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో గానీ శాలరీ అకౌంట్ కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం (పర్సనల్) అనిల్ కుమార్, డీజీఎం (ఐఈడి) రాజన్న, సీనియర్ పిఓ పి. కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శంకంగా క్వార్టర్ల కేటాయింపు

బెల్లంపల్లి, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త:



బెల్లంపల్లి ఏరియాలో సింగరేణి ఉద్యోగులకు నివాస క్వార్టర్ల కేటాయింపు పారదర్శకంగా జరుగుతుందని ఎస్ఓ టు జిఎం కె. రాజమల్లు అన్నారు. సోమవారం రోజున గోలేటి లోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఉద్యోగులకు నివాస క్వార్టర్ ల కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఓ టు జిఎం కె. రాజమల్లు ఇటీవలే బెల్లంపల్లి ఏరియా కు బదిలీ పై వచ్చిన, నూతనంగా విధుల్లో చేరిన పలువురు ఉద్యోగులకు కౌన్సెలింగ్ లో ఎంపిక చేసుకున్న నివాస క్వాటర్ల ను కేటాయించారు. ఈ కార్యక్రమంలోపర్సనల్ డిపార్ట్మెంట్ హెచ్ఓడి ఎం. శ్రీనివాస్, సివిల్ (ఈఈ) రాజేంద్రప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ సాయివెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

## రైతుల కోసం నిర్మించ తలపెట్టిన ప్రాజెక్టు కాళేశ్వరం ప్రాజెక్టు

బెల్లంపల్లి, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, మాజీ ప్రభుత్వ విప్, మంచిర్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాల్క సుమన్ పిలుపు మేరకు అన్నారం సరస్వతీ బ్యారేజ్ వద్ద టిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు బడికల శ్రావణ్ ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్ర పటానికి కాళేశ్వరం జలాలతో జలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు బడికల శ్రావణ్ మాట్లాడుతూ, ఆనాడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఉన్నటువంటి సమస్యలు నా తెలంగాణ రాష్ట్రంలో ఉండొద్దు అని గొప్ప అలోచన చేసిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ఏర్పాటు కాగానే రైతులు సంతోషంగా ఉండాలి పంటలు సంవృద్ధిగా పండాలి అని తెలంగాణ ప్రాంతంలో ఉన్న ప్రజలకు తాగునీరు అందించాలి అనే ఉద్దేశ్యంతో నిర్మించ తలపెట్టిన ప్రాజెక్ట తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్ట అని అన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు పట్టణ బిఆర్ఎస్వి అధ్యక్షులు ఎండి నాయబ్, సీనియర్ నాయకులు అసంపెల్లి సంపత్, ప్రశాంత్ రెడ్డి స్థానిక మాజీ సర్పంచ్ రాయమల్లు, బిఆర్ఎస్వి నాయకులు రాజుకుమార్, బాపు నాయక్, రమేష్, అజయ్, ప్రసాద్, మల్లేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**- బీజేపీ నాయకులు**

నస్పూర్, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త

గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని బీజేపీ నాయకులు అన్నారు. సోమవారం బీజేపీ జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో మంచిర్యాల ఐబీ చౌరస్తా నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, బీజేపీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ వెరబెల్లిలు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. అమలుకు నోచుకోని హామీలు ఇచ్చి, ప్రజలను మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదన్నారు. వరదలతో ఎన్టీఆర్ నగర్ ప్రజలు, రైతులు నష్టపోతే ఇప్పటి వరకు ప్రభుత్వం బాధితులను ఆదుకోలేదని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని చెప్పి కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముల్కల్ల మల్లారెడ్డి, కొయ్యల ఎమాజీ, దుర్గం అశోక్, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, ఎలగందుల కృష్ణ మూర్తి, జోగుల శ్రీదేవి, గాజుల ముఖేష్ గౌడ్, కమలాకర్ రావు, ముత్తె సత్తయ్య, బియ్యాల సతీష్ రావు, మంత్రి సురేఖ, వైద్య శ్రీధర్, అమిరిశెట్టి రాజ్ కుమార్, కుర్రె చక్రి, గోలి రాము తదితరులు పాల్గొన్నారు.